రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## విద్యార్థులకు అన్ని వసతులూ కల్పిస్తాం

### కలెక్టర్ మనుచౌదరి భరోసా

**శామీర్‌పేట, జూలై 24, ప్రభాతవార్త :** విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని, అవసరమైన వసతులు కల్పిస్తామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మనుచౌదరి తరగతి గదులను పర్యటించి పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, తరగతి గదులు ఎన్ని ఉన్నాయని ప్రధానోపాధ్యాయున్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అదనపు గదులు, టాయిలెట్స్ అవసరమని కలెక్టర్‌కు ప్రధానోపాధ్యాయులు తెలుపగా దీనికి కలెక్టర్ స్పందించి ఇంజనీర్లతో అంఛనాలు వేయించి ప్రతిపాదనలు పంపాలని



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## 1200 మంది ఓటర్లు దాటితే కొత్త పోలింగ్ కేంద్రం

### అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఆదేశం

**కొడంగల్, జూలై 24, ప్రభాతవార్త :** కొడంగల్‌తో పాటు నియోజకవర్గంలో 1200 ఓటర్ల కంటే అధికంగా ఉన్నచోట కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్దానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంభందించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్‌కుమార్.ఎన్నికల డీటీ అనితలతో పాటు రెవెన్యూ సిబ్బంది, అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.



అఖిలపక్ష నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

## లోతట్టు రైతులకు కన్నీళ్లు

నవాబుపేట

**జూలై 24, ప్రభాతవార్త :** ఇటీవల కురుస్తున్న వానలకు లోతట్టు ప్రాంతంలోని వ్యవసాయ భూముల్లో పంటలు నీట మునుగుతున్నాయి. సరైనా సమయంలో మొహం చాటేసిన వరుణదేవుడి కోసం రైతులు పూజలు చేశారు. ఈ నేపథ్యంలో కరుణించిన వురుణుడి కాటాక్షంతో గతవారం రోజులుగా భారీ వానలు కురుస్తున్నాయి. దీంతో లోతట్టు భూముల్లో ఖరీఫ్ పంటలు నీట మునుగుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కూరగాయల పంటలైనా టమాట, చిక్కుడు, తదితర ఆకు కూరలు ఈ వానలకు పాడవుతున్నాయని రైతులు చెబుతున్నారు. వారం రోజుల్లో 23 గురువారం వరకు 120.9.8 మి.మి వాన నమోదైయింది. శక్రవారం కుడా వాన దంచి కొట్టింది. ఈ నేపథ్యంలో మూసి పరివాహక ప్రాంతంలో అధికంగా పంటలు నీట మునుగుతున్నాయని ఆ ప్రాంత రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. భారీగా పెట్టుబడులు పెట్టామని, పంట ఎదుగుతున్న సమయంలో వాయుగండ ప్రభావంతో కురుస్తున్న వర్షాలు తమను నట్టేట ముంచాయని వాపోతున్నారు.

మరోవైపు రోడ్ల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. ఎక్కడ ఎలాంటి గుంతుందో తెలియని విధంగా ప్రధాన రోడ్లతో సహా అనుబంధ రోడ్లు ముందుగానే పాడయ్యాయి. వానలతో మరింతగా పాడువుతున్నాయి. దింతో మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతూ రాకపోకలు సాగిస్తున్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో వాల్ప్‌డెస్క్: కమిషనర్**

**శామీర్‌పేట, జూలై 24, ప్రభాతవార్త :** మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయంలో భారీ వర్షాల నేపథ్యంలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు మూడుచింతలపల్లి మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 24నుంచి 29వ తేదీ వరకు వారం రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల, వార్డుల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. 24గంటల పాటు నిత్యం మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది ఉండేలా బృందాలను ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. వర్షాలతో ఇబ్బందులు ఎదురు అయితే వెంటనే హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చని అన్నారు. ఈ టీమ్‌లలో సంబంధిత గ్రామాల కార్యదర్శిలు, బిల్‌కలెక్టర్లు అందుబాటులో ఉంటారని అన్నారు. సమస్యలు ఉంటే వారి సెల్‌నెంబర్లకు ఫోన్‌చేసి ఫిర్యాదుల చేయాలని కమిషనర్ పవన్‌కుమార్ స్పష్టం చేశారు. సంబంధిత మున్సిపల్ అధికారులు, సిబ్బంది కూడ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు రోజు వారీగ మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు.



నీట మునిగిన పత్తి పంట

# చిగురించిన ఆశలు

**అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలు అన్నదాతల్లో ఆశలు పెంచాయి. జూన్ మాసంలో వరుణుడు మొఖం చాటేశాడు. జూలై మొదటివారంలో ముసురు నుంచి మోస్తరు వర్షాలు కురియడంతో సాగు పనులు మొదలుపెట్టారు. మళ్లీ వర్షాలు లేక రైతులు ఆందోళన చెందుతుండగా, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు మళ్లీ పంటలకు ఊపిరినిచ్చాయి. దీంతో అన్నదాతలు సంతోషంగా సాగు పనుల్లో బిజీగా మారిపోయారు.**

**ఊపందుకున్న వ్యవసాయ పనులు**

**జిల్లాలోని 14 మండలాల్లో భారీ వర్షాలు**

**ఈనెలలో190 శాతం వర్షపాతం నమోదు**

**వరుణుడి కరుణతో కంది, పత్తి, మినుము, పెసర రైతుల హర్షం**

**మరో ఆరు మండల్లాల్లో సాధారణం కంటే తక్కువ**

**రాబోయే రెండు నెలలు ఇలాగే ఉంటే కష్టమేనని ఆందోళన**

**పునాస వరికి కోటపల్లి నీరు వదులుతాం : డీఈ**



పెరుగుతున్న మొక్కజొన్న పంట, కులకచర్లలో కంది పంటకు మందు పిచికారి చేస్తున్న రైతు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలు అన్నదాతల్లో ఆశలు పెంచాయి. జూన్ మాసంలో వరుణుడు మొఖం చాటేశాడు. జూలై మొదటివారంలో ముసురు నుంచి మోస్తరు వర్షాలు కురియడంతో సాగు పనులు మొదలుపెట్టారు. మళ్లీ వర్షాలు లేక రైతులు ఆందోళన చెందుతుండగా, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు మళ్లీ పంటలకు ఊపిరినిచ్చాయి. దీంతో అన్నదాతలు సంతోషంగా సాగు పనుల్లో బిజీగా మారిపోయారు. అయితే వికారాబాద్ జిల్లాలో పలు మండలాల్లో భారీ వర్షాలు కురియగా.. కొన్నిచోట్ల సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ సెగ్మెంట్లలో 14 మండలాల్లోనే భారీ వర్షాలు నమోదైనాయి. మరో ఆరు మండలాల్లో మిగతా 2లో

## ప్రైవేటుకు దీటుగా సర్కారు బడులు

### పరిగిలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల

### అత్యాధునిక వసతులతో నిర్మాణం

### శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

**పరిగి జులై 24 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో గురువారం ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా పరిగి పట్టణం, విద్యారణ్యపురిలో 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి రాష్ట్ర సమాచార సాంకేతిక మరియు పరిశ్రమలు, వాణిజ్య శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మో హన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు... అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా, సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలతో.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను ప్రారంభించామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, గురుకు లాల్లో, పాఠశాలల్లో ఆరోగ్యకరమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు.. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.. సాంఘిక, సంక్షేమ మైనార్టీ విద్యార్థులందరూ ఒకే పాఠశాలలో అత్యాధునిక వసతులతో విద్యను అభ్యసించే విధంగా.. రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలనే సంకల్పాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు..పరిగి శాసనసభ్యులు టి రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల దశ దిశను మార్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కుల మతాలకు సంబంధం లేకుండా అందరికీ ఒకే మేధస్సు ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను ఎదగడానికి ప్రభుత్వం సహకరిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గానికి తాగునీటి ప్రాజెక్టుకు తోడ్పాటు అందించాలని ఆయన మంత్రిని కోరారు. శంఖుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మిగతా 2లో



శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు



రాజబొల్లారంలో ఐటీసీ కంపెనీ నుండి నవనీత పొలంలోకి వచ్చి చేరిన కలుషిత వ్యర్థ జలాలు

## పంట భూముల్లో కెమికిల్

### రసాయన ద్రవ్యాలతో విషతుల్యమవుత్ను పొలాలు

**మేడ్చల్, జూలై 24. ప్రభాతవార్త :** పంటపొలాల్లోకి కంపనీ వ్యర్థ కలుషిత జలాలు రావడంతో సాగు చేసుకోలేని పరిస్థితి నెలకొందని రాజబొల్లారం గ్రామ రైతు నవనీత ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రాజబొల్లారం గ్రామంలో సర్వే నెంబర్ 381 బి. నవనీత అనే రైతు కుటుంబం తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తోంది. వారి పొలం పక్కనే ఉన్న ఐటీసీ మిగతా 2లో

## ఒరిగిపోతున్న మన బడి రుణం తీర్చుకుందాం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై24 :** అది స్వాతంత్ర్య సమరాన్ని చూసిన బడి.. స్వాతంత్ర్య సమరయోధులను తయారు చేసిన బడి.. ఎందరో మేధావులు అక్షర యాత్రకు పునాదులు వేసిన విద్యాలయం తన పునాదులు కూలిపోయే దుస్థితిలో ఉంది. నియోజకవర్గంలో తొలిదశలో నిర్మించి ఆ అక్షరాల ఆలయంలో చదివి ఉన్నతికి ఎదిగిన విద్యార్థులు ఎందరో ఉన్నారు. జీర్ణావస్థకు విచ్చిన ఆ పాఠశాలను పునర్మించటానికి పూర్వ విద్యార్థులందరూ కదిలి చేయి చేయి కలపాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు. మన పాఠశాల పూర్వ వైభవాన్ని అందుకోవాలంటే అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలపి కోరుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే వీ పాఠశాలకు తక్షణం అవసరమైన ప్రగతి సేవలు అందిస్తున్నారు. మేము సైతం పేరిట ఏర్పాటు అవుతున్న పూర్వ విద్యార్థుల జట్టులో చేరి తమవంతు సాయాన్ని అందించాలని కోరతున్నారు.



శిథిలావస్థకు చేరిన ఫరూఖ్‌నగర్ జడ్పీహెచ్‌ఎస్

## ధరలు పెంచితే కొరడా

### ఎరువులు, మందులు ఎంఆర్‌పి ధరలకే అమ్మండి

### డీలర్లకు వ్యవసాయ అధికారి చంద్రకళ ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 24, ప్రభాతవార్త:** ఎరువులను ఎంఆర్‌పి ధర కన్నా ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని, ప్రతిషాపులో ప్రతి రోజు ఎంఆర్‌పి ధరల పట్టిక బోర్డుపై రాయాలని మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ డీలర్లను ఆదేశించారు. జిల్లాలోని ఎరువుల,మందుల షాపులలో ప్రతి డీలర్ ఎంఆర్‌పి ధరలుతో పాటు స్టాక్ నిల్వలు బోర్డుపై కనిపించేలా, ఓపెనింగ్, క్లోజింగ్ బ్యాలెన్స్ రాయాలని ఆమె స్పష్టం చేశారు.

అదే విధంగా మండలాల వ్యవసాయ అధికారులు ఎరువుల,మందుల షాపులను తరుచూ తనిఖీలు నిర్వహించాలని, ప్రతి రోజు షాపులలో సెల్స్ అమ్మకాలను గమనించాలని వ్యవసాయ అధికారులను జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ ఆదేశించారు.

## 27న వీఆర్‌ఓలకు పరీక్ష

### ఏర్పాట్లు పక్కాగా చేయాలి

### అధికారులకు అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 24, ప్రభాతవార్త :** ఈ నెల 27న గ్రామ పాలన అధికారి పరీక్ష నిర్వహిస్తున్నందున సంబంధిత అధికారులు పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులతో గ్రామ పాలన అధికారి పరీక్ష ఏర్పాట్లపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని కూకట్‌పల్లిలో మిగతా 2లో



పరీక్ష ఏర్పాట్లు సమీక్షిస్తున్న అదనపు కలెక్టర్

## కాలు పెట్టాలంటే సాహసమే



కద్మూరు గ్రామంలోని నెం.1 అంగన్‌వాడీ కేంద్రంలో నిలిచిఉన్న మురుగునీరు

**సమస్యల వలయంలో అంగన్ వాడీలు**

**పురాతన భవనాలలో నిర్వహణ**

**వర్షం వస్తే జలదిగ్బంధం**

**మురుగు పోయే మార్గం లేక పేరుకుపోతున్న నాచు**

**కాలుజారి పడిపోతున్న చిన్నారులు, గర్భిణులు**

**పట్టించుకోని అధికారులు**

**ఇలా అయితే స్త్రీ,శిశు సంక్షేమం ఎలా అంటున్న గ్రామస్తులు**

**పూడూరు, జూలై 24, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా క్షేత్ర స్థాయిలో అవి చతికల పడుతూనే ఉన్నాయి. కొన్ని గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంతభవనాలు లేవు. మరికొన్ని గ్రామాల్లో పురాతనమైన శిథిలావస్థలకు వచ్చిన భవనాల్లో నడుస్తున్నాయి. పూడూరు మండలం పరిధిలోని కద్మూరు గ్రామానికి చెందిన నెంబర్ 1 అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తే ఇక్కడ అన్నీ సమస్యలే దర్శనమిస్తున్నాయి. అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఖాళీగా ఉంది. సుమారు 35 సంవత్సరాలకింద నిర్మించిన అంగన్‌వాడీ భవనానికి మరమత్తులులేవు. వర్షానికి స్లాబ్ నుండి నీరు కారుతోంది. ప్రహరీగోడలేదు. భవనం రోడ్డు కంటే లోతట్టుగా ఉండటంతో వరద నీరు అంతా ఇక్కడే ఉంటోంది. వరండా, గదులు కూలా జలదిగ్బంధంలో ఉంటున్నాయి. మురుగు నీరు పోయే మార్గం లేక మిగతా 2లో

## క్వాలిటీ కంట్రోల్ చేసేదెవరు?

**పంచాయత్‌రాజ్ ఇంజనీరింగ్ విభాగంపై నీలిమేఘాలు**

**క్యూసీ నివేదికల జారీలో జాప్యం**

**స్థానిక నేతల ఫిర్యాదుతో యేడాదిన్నర క్రితం డీఈకి ఉద్వాసన**

**కొత్త అధికారి బాధ్యతలు స్వీకరించినా**

**కార్యాలయానికి రావటానికి వెనకడుగు**

**బిల్లులు నిలిచిపోవడంతో**

**అయోమయంలో కాంట్రాక్టర్లు**

**ముందుకు సాగని అభివృద్ధి పనులు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** సీఎం జిల్లాలో కీలక శాఖల అధికారుల పనితీరు సందేహాస్పదంగా మారుతోంది. అందులో ప్రధానమైన పంచాయత్‌రాజ్ ఇంజనీరింగ్ విభాగంపై నీలిమేఘాలు కమ్ముకున్నాయి. కొడంగల్, తాండూరు నియోజకవర్గాల పరిధిలోని 10 మండలాల పంచాయత్‌రాజ్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో నిర్మాణాల నాణ్యత పర్యవేక్షణకు తాండూరులో డీఈ కార్యాలయం ఏర్పాటు చేశారు. యేడాదిన్నర క్రితం ప్రారంభించిన విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ డీఈ కార్యాలయంలో పనులు సజావుగా సాగడం లేదని కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి క్యూసీ నివేదికలు ఇవ్వకుండా అధికారులు జాప్యం చేస్తున్నారు. దానివల్ల ఫైనల్ బిల్లులు అందక నానా యాతన పడుతున్నారు. ఇదే విషయమై సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి స్థానిక పీఆర్ కాంట్రాక్టర్లు ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించిన వారిరువు తాండూరు డీఈ సంతోష్‌కుమార్‌ను బదిలీ చేయించారు. ఆయన స్థానంలో ఇటీవల డీఈ సుధీర్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. కానీ ఆయన ఇక్కడకు వచ్చేందుకు భయపడుతున్నట్లు అధికారవర్గాల సమాచారం. ఇటీవల హైదరాబాద్‌లో ఓ ఉన్నతాధికారి ఏసీబీ వలలో చిక్కుకున్నారు. తానే ఆయనను పట్టించానంటూ ఓ అజ్ఞాత వ్యక్తి వారి డిపార్ట్‌మెంట్ అధికారులను బెదిరిస్తున్నారని తెలియవచ్చింది. దాంతో డీఈలు, ఏఈలు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పనిచేసేందుకు భయపడుతున్నారు. తాండూరు క్వాలిటీ కంట్రోల్ డీఈ బాధ్యతలు చేపట్టిన సుధీర్ తనకు వికారాబాద్ కూడా అదనపు బాధ్యత ఉందంటూ తప్పించుకున్నారు. ఇటీవలె బదిలీపై వెళ్లిపోయిన డీఈ సంతోష్‌కుమార్ మళ్లీ తాండూరుకు వస్తున్నారని తెలిసింది. ఇటీవల పీఆర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసులో మళ్లీ సంతోష్‌కుమార్ బోర్డు దర్శనమిచ్చింది. ఈ మధ్యనే బదిలీపై వెళ్లిపోయిన అధికారి బోర్డును ఎందుకు ఏర్పాటు చేశారంటూ కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయమై కాంట్రాక్టర్లు సీఎం సోదరుడు ఏ.తిరుపతిరెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. ఇలా ఉండగా ఈ ఆఫీసుకు ఆనుకుని ఉన్న ల్యాబ్ గదిని కారు పార్కింగ్‌కు ఏర్పాటు చేసుకోవడం విమర్శలకు దారి తీస్తోంది.



దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**దుద్యాల్, జులై 24, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. అమలు కాని 6 గ్యారంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజల ను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ను ఎన్నికల బంధుగా మార్చిందని, రెండు విడతల రైతుబంధు ను ఎగ్గొట్టి ఎన్నికల కోసం రైతుబంధు వేశారని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. రైతులకు బాకీ ఉన్న రెండు విడతల రైతుబంధు ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పింఛన్ రెట్టింపు చేస్తానని అవ్వ, తాతలకు, రైతుబంధు పెంచుతానని రైతులకు, చేయూత పథకం ద్వారా ఆడపడుచులకు రూ. 2500 ఇస్తానని ఓట్లు వేయించుకున్నారని 18 నెలలుగా బాకీ ఉన్న ఈ డబ్బు ఎ ఇవ్వాలని ప్రజలు కాంగ్రెస్ నాయకుల ఎ నిలదీయాలని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో 6 లక్షల రేషన్ కార్డులు ఇచ్చి ప్రచారం చేసుకోలేదని, ఇప్పుడు అరకొర హామీల ఎ అమలు చేస్తూ ప్రచారం ఆర్భాటంగా చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు గ్రామాల్లో తిరిగే పరిస్థితి లేదని, ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి జడ్పిటిసి, 8 ఎంపీటీసీ స్థానాల ఎ గెలవాలని ఆకాంక్షించారు. ఆంధ్ర కాంట్రాక్టర్లకు 20 శాతం కమిషన్ తో రోడ్లు అప్పజెప్పుతున్నారని రోడ్లు వేసిన మూడు నెలలకే పాడవుతున్నాయని, మన ప్రభుత్వం వచ్చాక వీటన్నింటిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చాంద్ పాషా, విష్ణువర్ధన్ రెడ్డి, కోట్ల యాదగిరి, మహేందర్ రెడ్డి, బాబర్, మడిగే శ్రీనివాస్, ఎర్రన్ పల్లి శ్రీనివాస్, సురేష్, శ్యాసం వెంకటయ్య, బాల్ సింగ్, జావిద్, బసిరెడ్డి, రమేష్, వాజిద్, రాములు, నర్సింలు పాల్గొన్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి -త్రి సభ్య కమిటీ



**ధారూరు, జులై 24, ప్రభాతవార్త:** వర్షాకాలం కాబట్టి పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తహసిల్దార్ సాజిద బేగం, ఎంపీడీవో నరసింహులు, ఎంఇఓ శ్రీనివాస్ రెడ్డి (త్రి సభ్య కమిటీ) సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీహాస్టల్‌లోమౌలిక వసతుల ఎ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఎల కోసం తయారు చేసిన భోజనం నాణ్యత ను, డైనింగ్‌హాలు, మరుగుదొడ్లు, తరగతి గదుల ఎ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. వారితోపాటు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్రవంతి ఉన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న నాయకులు

**జిల్లేడుచౌదరిగూడెం, జులై, 24, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ శ్రీనివాస్ బ్యాగులు పంపిణీ చేసినట్లు మాజి సర్పంచ్ బాబురావు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న 46మంది విద్యార్థులకుబ్యాగులుపంపిణీచేసినట్లుఆయన పేర్కొన్నారు. పాఠశాలఅభ్యున్నతికోసం శ్రీనివాస్ ఎంతో కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడుసయ్యద్ హాఫీజ్, అమృతమ్మ, వెంకటేష్, సత్యప్రమోద్‌రావు, అంజయ్య, మల్లెష్, బాల్‌రాజు, భాస్కర్, ప్రకాష్, బాల్‌చంద్రయ్య, హరినాయక్, బాసు నర్సింహులు, సత్యం, నవీన్, అనిల్, రఘు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులసమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతి



**తలకొండపల్లి జులై 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం నాడు తలకొండపల్లి ఇన్చార్జి తహసిల్దార్ సంతోష్ కు ఉపాధ్యాయులు వినతి పత్రం అందించారు. రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి రాములయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరూ కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు వారికున్న సమస్యలను పరిష్కరింప చేయాలని కోరుతూ డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి అందజేయాలని తాసిల్దార్ కు అందించారు. ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని, దీంతోపాటు 30 రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రభుత్వ పెద్దలకు అందజేయాలని తాసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి రాములయ్య, మండల అధ్యక్షులు విష్ణు మూర్తి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు సీనియర్ నాయకులు పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాల పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, జులై 24, ప్రభాతవార్త:** అనాథ పిల్లలను చదువులో ప్రోత్సహించేందుకు అందరూ సహకారం అందించాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్‌లోనిఅగపే అనాథాశ్రమంలో గురువారం విద్యార్థులకు నోట్‌పుస్తకాలుపంపిణీచేశారు. మాజీ మంత్రి-బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో అగపే అనాధ ఆశ్రమంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అగపే ఫౌండర్-చైర్మన్ లేనే ఒగ్గు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఎస్సై సున్నం రాఘవేందర్



**ధారూరు, జులై 24, ప్రభాతవార్త:** వర్షాలు కురుస్తున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ధారూర్ ఎస్సై సున్నం రాఘవేందర్ విజ్ఞప్తి చేశారు. గురువారం మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ దోర్నాల గ్రామాల మధ్య ఉన్న వంతెనను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వాగులు, కుంటలు, చెరువుల దగ్గర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, నీళ్ల దగ్గరికి వెళ్లి సాహసాలు చేయవద్దన్నారు. అత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే 100 నంబర్ గానీ పోలీస్ స్టేషన్ 87126 70033 నంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్సై సున్నం రాఘవేందర్ మండల ప్రజల ఎ కోరారు. ఆయనతో పాటు ఏఎస్ఐ సంగమేష్ ఉన్నారు.

## అర్హులైన అందరికీ పక్కా ఇంటి వసతి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 24, ప్రభాతవార్త**



అర్హులైన అందరికి పక్కా ఇంటివసతి కల్పనే ప్రభుత్వ ధ్యేయమని, అవకాశాన్ని స ద్వి ని యో గ ం చేసుకోవాలని గృహనిర్మాణ శాఖకార్యదర్శి, గృహ నిర్మాణ సంస్థ ఎండి విపి గౌతమ్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కూకట్‌పల్లి ప్రాంతంలోని పలు బస్తీలలో పర్యటించి పేదల సమస్యలను అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ సంస్థ ఎండి విపి.గౌతం మాట్లాడుతూ అరకొర వసతులతో చాలీచాలని స్థలాల్లో గుడిసెల్లో,షెడ్లలో నివసిస్తున్న పట్టణ ప్రాంత ప్రజలకు మంచి వసతులతో సొంత ఇంటి వసతిని కల్పించాలన్న లక్ష్యంతో పట్టణ ప్రాంతాల్లో జి.ప్లస్ 3విధానంలో ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని దీనికి ప్రజలు సహకరించాలని అన్నారు. కూకట్‌పల్లిలోని ఇందిరానగర్, ఎన్టీఆర్ నగర్, మూసాపేట్, చిత్తారమ్మ బస్తీ, వడ్డెరబస్తీల్లో ఆయన పర్యటించి నివాసాల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

మురికివాడల్లోని పేదల జీవితాల్లో వెలుగునింపేలా స్వంత ఇంటి వసతిని కల్పించేలా ప్రణాళికలు రూపొందించామని దీని కోసం బస్తీలు, స్లమ్‌లలో నివసించే వారంత ఏకతాటిపై ఉంటే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. ప్రజలకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని ప్రాంతతహసీల్దార్లను, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్లను గృహనిర్మాణ శాఖ కార్యదర్శి, గృహనిర్మాణ సంస్థ ఎండి విపి గౌతమ్ ఆదేశించారు. బస్తీవాసులు అంతా సంసిద్దత వ్యక్తం చేస్తే ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఆలోచిస్తుందని, ముందుకు వెళ్లటం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆ తరువాత కెపిహెచ్‌బి వేలం భూములను ఆయన సందర్శించారు.

## ఏయూలో 170 మంది రక్తదానం..

**ఘట్‌కేసర్ రూరల్, జులై 24, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ వెంకటాపూర్ సమీపంలోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-2, 3 ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ (లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్, జూబ్లీహిల్స్ వైటల్) సంయుక్తంగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఏయూ ఇంజనీరింగ్ డీన్ వి.విజయ్‌కుమార్, ఫార్మసీ డీన్ వసుధభక్షి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సి.మల్లేశ,ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రామ్ అధికారులు పి.చిన్నశ్రీనివాస్‌రావు, టి.పురుషోత్తం, శిక్షకులు టి.విద్యాసాగర్, నవనీత, ఎన్‌సిసి సిటిఓ సౌరబ్ బార్పుటేలు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొని 170యూనిట్ల రక్తాన్ని అందించారు. అనురాగ్ విశ్వవిద్యాలయం సీఈఓ ఎస్.నీలిమ, లయన్స్‌క్లబ్ ప్రతినిధి లయన్ ఎస్.మాధవిలు శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను, విద్యార్థుల సేవాభావాన్ని అభినందించారు. రక్తదానం చేసిన విద్యార్థులకు డీన్ల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు.

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



**బోంరాస్‌పేట్,జులై24, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఉద్యోగ పెండింగ్ సమస్యల ఎ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ పద్మావతికి ఆ సంఘం నేతలు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు గౌరారం గోపాల్ ఎండి ఆలీముద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు చాలా ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్నాయని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేతలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సర్వీస్ మరియు ఆర్థిక సమస్యలను పెండింగ్లో ఉన్నందున వాటన్నిటిని తక్షణమే పరిష్కరించాలని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని నేతలు డిమాండ్ చేశారు.5571 పిఎస్ హెచ్ఎం పోస్టుల ఎ తక్షణమే మంజూరు చేయాలని అలాగే కొత్తగా ఏర్పడిన జిల్లాలకు డిఇఓ పోస్టుల ఎ మంజూరు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పిఆర్సి నివేదిక ను తెప్పించుకొని వెంటనే ఉద్యోగులకు పిఆర్సి ఇవ్వాలని రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు వెంటనే వాళ్ళ సొంత జిల్లాలకు సర్దుబాటు చేయాలని ఉపాధ్యాయ పోరాట కమిటీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లేష్ మండల నాయకులు,గుంజ వెంకటయ్య సర్దార్ అన్వార్ క్రిజర్ నరేందర్ గౌడ్ రవి,రాఘవేందర్ తిరుపతయ్య రమేష్ శ్యామలయ్య సుభాష్ చంద్రబోస్ మధుకర్ బాల్రాజ్ రమేష్,లక్ష్మి, పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలనుపరిష్కరించాలి

**శామీర్‌పేట, జులై 24, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వంఉపాధ్యాయులసమస్యలను పరిష్కరించాలని కోరుతూ శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డికి మెమోరాండంను శామీర్‌పేట మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు అందజేశారు. గురువారం శామీర్‌పేటమండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌ను కలిసి వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణపరిష్కారం కోసం దశలవారీగ పోరాటాల్లో భాగంగ తహసీల్దార్‌నుకలిసివినతిపత్రం అందజేసినట్లు సభ్యులు తెలిపారు. విద్య,ఉపాధ్యాయ రంగంలోఏళ్లతరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, జిఓ నెంబరు 25ను సవరించాలని, ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విదానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్దరించాలని కోరారు. రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను సత్వరమే విడుదల చేయాలని, పిఆర్‌సి రిపోర్టు తెప్పించుకుని అమలు చేయాలని, జిఓ నెంబరు317కారణంగాస్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత కల్పించాలని అన్నిరకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని 30డిమాండ్లను ప్రభుత్వం,సిఎందృష్టికి తీసుకవెళ్లటానికి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయటంజరిగిందన్నారు. టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి.తిరుమలేశ్, మండల ప్రధాన కార్యదర్శి యు.కుమార్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మండల బాద్యులు గోపాల్‌చారి, పాల్గొన్నారు

## సుదర్శన యాగంలో పాల్గొన్న కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి జూలై 24, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జల్ గ్రామంలో గల వేద్రాది లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గురువారం నాడు సుదర్శన యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ అర్చకులు శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో సుదర్శన నరసిమయాగం నిర్వహించారు. మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఎంతో పురాతనమైనదని, భక్తులకు పవిత్రమైందని గ్రామస్తుల సహకారంతో దేవాలయం అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, అమంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదగిరి నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకరి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షులు కుమ్మరి శంకర్ ,మాజీ ప్రజా ప్రతినిధులు శ్రీనివాసమూర్తి, లలిత జోతయ్య, చంద్రయ్య ,అంబాజీ ,రమేష్ యాదవ్, నాయకులు దేవిడ్ ,రేన్ రెడ్డి, వెంకటరెడ్డి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు




## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**కీసర, జులై24, ప్రభాతవార్త:** హరితవనంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్‌రెడ్డి అన్నారు.గురువారం వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో బాగంగా యాద్గార్‌పల్లి గ్రామ ప్రజలకు డెంగ్యూ,మలేరియా,సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వనమహోత్సవంలో బాగంగా ప్రజలకు మున్సిపల్ సిబ్బంది 1450 పూల,పండ్ల మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఇంటింటికి పొడి,తడి వ్యర్థాలను వేరు చేయడంపై అవగాహన కల్పించారు.ప్రతి రోజు వీధి,పెంపుడు కుక్కలపై ఏబిసి ప్రచారం జరుగుతుందన్నారు.భూగర్భ మురికి కాలువలో మున్సిపల్ సిబ్బందితో చెత్తను తొలగించడం జరిగిందన్నారు.చెత్త ఆటోలు వచ్చినప్పుడు చెత్తను అందులో వేయాలని రోడ్డకు ఇరువైపులా ఏవరైనా చెత్తను వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఈ బాలమురళి,మున్సిపల్ మేనేజర్ వెంకటేశం,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**పరిగి జులై24 ప్రభాతవార్త :** పరిగి నియోజకవర్గంలోనిసాంఘీక సంక్షేమ బాలుర పాఠశాల,కళాశాల మరియు గిరిజనసంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలనుగురువారం వికారాబాద్ జిల్లాకలెక్టర్ఆకస్మికంగాతనిఖీ చేశారు. తరగతిగదులు,వంటశాల, పరిసరాలను, ఆహారం నాణ్యత, బియ్యం నాణ్యత ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, మెనూ ప్రకారం సకాలంలో భోజనం అందించాలని ఆదేశించారు.. ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలను వాడాలని, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించి, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పఠన సామర్థం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్

## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



**కుల్కచర్ల, జులై24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోఉన్నపాఠశాలలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల ఎ వెంటనే పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ అన్నారు. ఈ మేరకు గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు.ఎస్.పి.సి మూడు దశలుగా పోరాటం సాగిస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కరువయ్యాయని ఉపాధ్యాయుల సమస్యల ఎ పరిష్కరించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, మండల కమిటీ సభ్యులు నరేష్, చంద్రయ్య, అజ్మత్, చందర్, మహేష్, ప్రకాశం, మల్లేష్, అక్బర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులపై చర్యలు తీసుకోవాలి

**కొడంగల్, జులై 24ప్రభాతవార్త:** దళితులపట్ల జరుగుతున్న దాడులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డీబీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోషాధికారి ప్రజ్వలరేఖ,సి.అనందు,జీ.నర్సిములు,బి.నర్సిములు అన్నారు.గురువారం స్థానికమార్కెట్‌యార్డులో దళితబహుజన శ్రమిక యూనియన్ (డీబీఎస్‌యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు అధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీసిటిజన్ డీవీఎంసీజిల్లామానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు,దళిత భహుజన భూములు,కార్పోరేట్ విద్య సంస్థలు,భూ సమస్యలపై చర్చించారు. ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ కె.దస్తప్ప, పాలమూరు,నారాయణపేట్,వికారాబాద్‌జిల్లాల నాయకులు బాల్‌రాజ్, చిన్నయ్య,దోమ వెంకటయ్య,పి.శ్రీనివాస్,సీ. దస్తయ్య, వెంకటయ్య, పి.మదరమ్మ, రాములమ్మసాయమ్మ ,జగన్మాత,బందయ్య పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను కలిసిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్, జులై24. ప్రభాతవార్త :** కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కలిసి పలు విజ్ఞప్తులు చేశారు. అందులో ముఖ్యంగా వైద్య పరంగా, ఇతర కారణాలతో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఊరట కలిగించే విధంగా కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీల పండుగైనమేడారం సమ్మక్కసారక్క జాతరకు సదుపాయాలు కల్పించే కార్యక్రమంలో భాగంలో రైల్వే లైన్ నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించి, భక్తులకు రవాణా సౌకర్యాలు సులభతరం చేయాలని కోరారు. అదే విదంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని అయోధ్య ఎక్స్ రోడ్డు వద్ద ఆర్‌యూబీ వంతెనను త్వరగా నిర్మాణం చేపట్టే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలి ..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 24, ప్రభాతవార్త**

పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్‌బిఎస్‌కె (రాష్ట్రీయ బాల్ స్వస్థ కార్యక్రమం) టీమ్‌లతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ పిల్లల, కిశోరబాలికల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్సలు అందించే విధానాన్ని బలోపేతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న కార్యక్రమాలపై డిఎంఅండ్‌హెచ్‌ఓను వివరంగా అడిగి ప్రతి చిన్నారి ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫీల్డ్‌లో ఎదురవుతున్న సమస్యలను సమస్యలను, వారి అనుభవాలను పంచుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ సూచించారు. చిన్నారులు, కిశోరభాలికలు ఆరోగ్యంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఉమాగౌరి జిల్లాలో పనిచేస్తున్న ఆర్‌బిఎస్‌కె టీమ్‌ల నిర్మాణం, విధులు, రోజువారీ కార్యక్రమాలను ఆమెకు వివరించారు. ఆ తరువాత అంగన్‌వాడి ఆరోగ్య స్క్రీనింగ్, కంటి పరీక్షలు, వికాస ఆలస్యం గుర్తింపుపై సమీక్షించారు. డిఇఐసి నిలోఫర్ ఆసుపత్రికి రెఫర్ చేసిన కేసుల సంఖ్య, ప్రస్తుతం చికిత్స పొందుతున్న కేసులు, ఫాలోఅప్ ప్రక్రియపై అదనపు కలెక్టర్‌కు సంబంధిత అధికారులు సమాధానం ఇచ్చారు. చికిత్స సేవలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఉమాగౌరి, కీసర, మల్కాజ్‌గిరిల డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు డాక్టర్ శోభా, డాక్టర్ సత్యవతి, జిల్లా టీకా అధికారి డాక్టర్ వి.కౌశిక్, ఆర్‌బిఎస్‌కె టీమ్ సభ్యులు వైద్య అధికారులు, సిబ్బంది ఫార్మసిస్టులు, ఎఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## అమలుకాని కాంగ్రెస్ హామీలు మహిళలకు మోసం

### జెడ్పిటిసి పట్నం అవినాష్‌రెడ్డి



**షాబాద్, 24, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని హామీలను ఇచ్చి, మహిళలను మోసం చేసిందని మాజి జెడ్పిటీసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు, గురువారం ఆయన శాబాద్ మండలంలోని వికలాంగులకు స్కూటీలను పంపిణి చేశారు, మహిళలకు కుట్టుమిషీన్లను పంపిణి చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహలక్ష్మిపథకం పేరుతో, ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవం దెబ్బతీసేల మోసం చేసిందన్నారు, వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన సందర్భంగా ఆయన గిఫ్ట్ ఏ స్మైయిల్ కార్యాక్రమంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను మర్చిన సంగతిని గుర్తుచేశారు, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు మహలక్ష్మి పథకం క్రింద నెలకు 2500 చదువుకునే విద్యార్డులకు స్కూటీలను పంపినచేస్తామని అమలు కాని హామీలను ఇచ్చి వారిని మోసం చేసిందన్నారు, మహిళల వోట్లతోనే అధికారంలోకి వచ్చి వారి హామీలను మర్చిపోయిందని విమర్శించారు, ప్రభుత్వ పథకాల అమలులో కాలయాపన చేస్తుందని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధులను ప్రజలు గెలిపించాలని, కేసిఆర్ హయంలో రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఎంతో సంతోషంగా ప్రభుత్వ పథకాలతో అభివృద్ధిపొందిందన్నారు, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినవెంటనే అన్ని పథకాలు ప్రజలకు చెందుతాయన్నారు, మహిళలకు 150 కుట్టుమిషీన్లు, 3 స్కూటీలను పంపిణి చేశారు, పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు, లింగారెడ్డిగూడ కు చెందిన కాంగ్రెస్ నాయకులు అవినాష్‌రెడ్డి, సమక్షంలో పార్టీలో చేశారు, ఈ కార్యాక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ చల్లా శేఖర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యాదర్శి శ్రీరాంరెడ్డి, మండల ఓఆప్షన్ మాజి సభ్యులు చాంద్‌పాష, ఏఎంసీ మాజి చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు జడల రాజేందర్‌గౌడ్, రాందేవ్ యాదవ్, రాజేందర్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, సత్యం, మాజి సర్పంచ్‌లు పోన్న నర్సింహరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకట్ యాదవ్, కేతన్ దర్శన్, భూపతి రాజు, కృష్ణగౌడ్, ఇమ్రాన్, విశ్వం, ముక్రమ్, రాజేందర్ రెడ్డి, రాంచేంద్రారెడ్డి, రామస్వామి, నిర్సింహరెడ్డి, నారాయణరెడ్డి, గణేష్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, వెంకటయ్య, సుదర్శన్, చెన్నయ్య, శ్రీనివాస్, వెంకటయ్య, తాజోద్దిన్, సంజీవరెడ్డి, మల్లేష్, నర్సింహులు తధితరులు పాల్గోన్నారు,

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పై శైలజ



వర్షానికి వస్తున్న వాగును పరిశీలిస్తున్న ఎస్పై శైలజ

**కోట్‌పల్లి, జూలై 24,ప్రభాతవార్త;** వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలు అలర్టుగా ఉండాలని కోట్‌పల్లి ఎస్పై శైలజ అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో ఉన్న వాగులను అమె పరిశీలించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ. రైతులు వాగులు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలు, వృద్దులు, మహిళలు వరద నీటి ప్రవాహం ఉన్న ఏరియాలకు వెళ్లవద్దన్నారు. వర్షాకాలంలో ఏవరు కుడా బయటకు రావోద్దని అవసరముంటే మాత్రమే ఇంటి నుండి బయటకు రావాలన్నారు. వర్షంలో విద్యుత్తు స్తంబాలు పక్కన ఉన్న తీగలను ,ఐరన్ తీగలను, పొరపాటున కుడా ముట్టకోవద్దన్నారు. ఎవరైనా పాత ఇంట్లో నివసిస్తుంటే ఆ ఇళ్లను తక్షణమే ఖాళీ చేయాలన్నారు. వాగులు వస్తున్నసమయంలోఅనవసరంగావాగులు దాటవద్దని అమె పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో పోసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## యూరియా కోసం క్యూ లైన్‌లో రైతులు



యూరియా లైన్ నిలబడిన రైతులు,మహిళలు

**కేశంపేట జూలై 24 ప్రభాతవార్త** : యూరియాకోసం అష్ట కష్టాలు పడుతున్న రైతులు తెల్లవారుజాము నుండి షాపుల వద్ద క్యూ లైన్ లో నిల్చుని యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులు. గురువారం కేశంపేట, మరియు కొత్తపేట గ్రామాలలోని షాపుల వద్ద యూరియా కోసంబార్లుతీరి ఎగబడ్డ రైతులను పోలీస్ లు వచ్చి రైతులను అదుపులో ఉంచారు. రైతులకుఅరకొర యూరియా బస్తాలను ఇచ్చిన దుకాణదారులు. అవసరాలకు యూరియా బస్తాలు అందక పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.

## టీచర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లండి



తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేస్తున్న టిఎస్‌యూటీఎఫ్ కమిటీ సభ్యులు

**కేశంపేట జూలై 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి)పిలుపు మేరకు గురువారం కేశంపేట మండల తహసీల్దార్ అజాం అలీకు మెమోరండం అందించిన టీఎస్ యూటీఎఫ్ కేశంపేట మండల కమిటీ. సభ్యులు ఈసందర్బంగా సీనియర్ యూటీఎఫ్ నాయకులుకృష్ణయ్యమాట్లాడుతూఉపాధ్యాయసమస్యలనుమెమోరండంలో పొందుపరచామని మాఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకువెళ్లిసమస్యలను పరిష్కరించేందుకు తోడ్పాటు నందించాలని తహసీల్దార్‌నుకోరటం జరిగింది ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లొ మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు వినీత్, కోశాధికారి చిన్నరావు, కార్యదర్శులు అరుణ్, రాజు, విజయ్, సీనియర్ యూటీఎఫ్ సభ్యులు మల్లికార్జున్ పాల్గొన్నారు.

## 250 టన్నుల యూరియా విడుదల



**షాద్‌నగర్,ప్రభాతవార్త,జూలై24 :** రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సూచనల మేరకు తెలంగాణ మార్క్‌ఫెడ్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావుని కలిసి షాద్‌నగర్ నియోజకవర్గంలో గల యూరియా కొరత గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యూరియా సమస్య గురించి ఎంపీ సూచన మేరకు నియోజకవర్గంలో విరివిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు అదనంగా250 టన్నుల యూరియాను తక్షణమే విడుదల చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని స్పందించిన ఎంపీ డీకే అరుణకు తెలంగాణ మార్క్‌ఫెడ్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావుకు, జిల్లా అగ్రికల్చర్ అధికారి ఉషతో మాట్లాడి సమస్యను పరిష్కరించిన ఎంపీకి నియోజకవర్గ రైతుల తరుపున పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## బిసి వర్గాల ప్రాధాన్యతే ముఖ్యం
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త,జూలై 24 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఢిల్లీపర్యటన నేపథ్యంలో ఆయనతో పాటు ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులు,ఎమ్మెల్యేలు రాష్ట్రానికి కీలక విషయాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లే దిశగా పర్యటన కొనసాగనుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యేశంకర్ ఢిల్లీకి పయన మయ్యారు. ముఖ్యంగా బీసీ వర్గాల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని, పార్లమెంటులో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింపచేయాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీతో రేవంత్ రెడ్డి కీలక సమావేశం నిర్వహించనున్నారని, సీఎం ఈ పర్యటనలో ప్రధానితో పాటు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలవనున్నారని పేర్కొన్నారు. బీసీలకు సమాన న్యాయం కల్పించేందుకు అవసరమైన చట్ట సవరణలపై రాష్ట్రపతి దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్రానికి వెళ్లే ఈ అభ్యర్థనకు సానుకూల స్పందన వచ్చే అవకాశాలున్నట్లు ఎమ్మెల్యే శంకర్ భావిస్తున్నారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ అగ్ర నేతలతోనూ సీఎం సమావేశం కానున్నారని, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో భేటీ అయి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, రిజర్వేషన్లపై చర్చించనున్నారని పేర్కొన్నారు. ఈ పర్యటన రాజకీయ పరిపక్వతకు దోహదపడేలా ఉండనుందని తాను కూడా ఢిల్లీ వెళ్తున్నట్లు తెలిపారు

# ప్రభుత్వ ప్రాధాన్యం విద్యారంగం
## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కడ్తాల్, జూలై 24, ప్రభాత వార్త :** ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల మైసిగండి గ్రామంలోప్రభుత్వం మంజూరు చేసిన మంచినీటి కోసం 6 లక్షలతో వాటర్ ఫిల్టర్ ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడిన నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, నైట్ డ్రెస్, స్పోర్ట్స్ డ్రెస్, ట్రంక్ బాక్స్, ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులుక్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యార్థుల కోసం కాస్మోటిక్ చార్జులు 200 శాతం మెస్ చార్జీలు 40 శాతం పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందే విధంగా ప్రభుత్వం అమలు చేసిందని వారు అన్నారు. అనంతరం పాఠశాల వసతి గృహంలో ఆవరణంలో రెండు కోట్ల 70 లక్షల నిధులతో నిర్మాణంలో ఉన్న అదనపు గదులు మరియు డైనింగ్ హాల్ పనులు పరిశీలించి, నిర్మాణం నాణ్యతలను పాటించాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి పాఠశాల భవనంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, ఆమనగలు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి సెక్రెటరీ నేనావత్ భీక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మండల పార్టీ అధ్యక్షులు బిచ్య నాయక్,మాజీ సర్పంచ్ మాదారం శేఖర్ గౌడ్,చేగురి వెంకటేష్, జవహర్ లాల్ నాయక్, నరేష్ నాయక్, హీరా సింగ్, కాసు శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణ,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌బోసురవి, ప్రజాప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే పాపయ్య వసతి గృహ సంక్షేమ అధికారి విబాలరాజు, ఉపాధ్యాయబృందం, విద్యార్థులుపాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేయాలి



**కుల్కచర్ల, జులై 24,ప్రభాతవార్త :**
రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో అన్నిచోట్ల బిజెపి బలపరిచిన అభ్యర్థులు గెలుపొందేలా కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామచందర్, మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని భాజపా కార్యాలయంలో బూత్ స్థాయి అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అన్నిచోట్ల బిజెపి అభ్యర్థులు పోటీ చేస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు విధివిధానాలు బిజెపిని గెలిపిస్తాయని తెలిపారు. గతఅసెంబ్లీ ఎన్నికల్లో చాలాచోట్లత్రుటిలో విజయం చేజారిందని అదే ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గత ప్రభుత్వాలు చేసిన నయవంచన ను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి చైతన్య పరచాలని వారు తెలిపారు. గ్రామీణ పేద ప్రజలకు నిత్యం అందుతున్న బియ్యం, గృహాలు తదితర పథకాలు సింహభాగం కేంద్రాన్నివేనని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలుప్రజల ఎతప్పుదోవపట్టిస్తున్నాయని ప్రజలకు వివరించాలన్నారు.ప్రతి కార్యకర్త ఒకసైనికుడు లా పనిచేసి పార్టీ బలపరిచిన అభ్యర్థుల ఎ గెలిపించి ప్రధానమంత్రికి బహుమతిగా అందించాలని ఈ సందర్భంగావారుతెలిపారు.
రాష్ట్రసీనియర్‌నాయకులుగణపురం వెంకటయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజయ్య, విశాఖ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు కొండా అంజి, ఒబిసి ముచ్చ అధ్యక్షుడు మహేష్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, బిజెపి నాయకులు గోపాల్, శ్రీశైలం, బండవెల్లికిచర్ల అంజి, బాయికాడి వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**కేశంపేట జూలై 24 ప్రభాతవార్త** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎలాంటి విపత్తులు జరగకుండా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు ఎంపీడీవో కిష్టయ్య. గురువారం కేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆజం అలీ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఎలాంటి విపత్తులు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా మండలంలోని అందరు లైన్ డిపార్ట్మెంట్లు, అధికారులకు పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు, వర్షాకాలంలో గ్రామాలలో ప్రజలకు ఎలాంటి విపత్తులు కలగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు, ముఖ్యంగా మండల పరిధిలోని గ్రామాలలో పాడుబడ్డ పాత ఇండ్లను గుర్తించి అధికారులు పంచాయతీ కార్యదర్శులు వారిని రియాబిటేషన్ లిస్టు తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామాలలోని చెరువులు, కుంటలు వాగుల పై యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా అధిక వర్షాల దాటికి రోడ్లు తెగిపోయే వాటిని వెంటనే గుర్తించి వాటిపై వెంబడే చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచినీటి సరఫరా మరియు పారిశుధ్యం పై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని, వర్షాకాలంలో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తగా నీళ్లలో బ్లీచింగ్ పౌడర్ చేయించి పబ్లిక్ ను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశము శ్రీ కిష్టయ్య మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారి సమక్షంలో నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ఏఈ నర్సింగ్ రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏ ఈ,ఎస్ఐ మెడికల్ అధికారి నికిత , అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఒక్కసిసి కెమేరా 100 మంది పోలీసులతో సమానం



-కేశంపేట సిఐ నరహరి

**కేశంపేట, జూలై 24 ప్రభాతవార్త :** ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని కేశంపేట సీఐ నరహరి అన్నారు.ప్రతి గ్రామంలో ప్రధాన కుడళ్ళ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలు నియంత్రణలో ఉండే అవకాశం ఉంటుందని సీఐ నరహరి తెలిపారు. గురువారం కేశంపేట మండల పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేయనున్న సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం సిఐ నరహరి మాట్లాడుతూ, మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రధాన ముఖ్య కూడళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలు నియంత్రించవచ్చని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటే ఆయా గ్రామాలలోని యువకులు, ప్రజా ప్రతినిధు లు, ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ప్రజల సహకారంతో ఇప్పటి వరకు లేమామిడి, తొమ్మిది రేకుల, కాకునూర్ ,కొత్తపేట గ్రామాలలోని పాఠశాలలు, చౌరస్తాల్లో వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో నేరాలు నియంత్రణలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు సీసీకెమెరాలుఏర్పాటుచేసుకునేందుకు ఆయాగ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు,యువకులు ముందుకు రావాలని తెలిపారు. ఎస్సై రాజ్‌కుమార్,కానిస్టేబుల్ అశోక్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. ం

## వారిది విధ్వంసం.. మాది విద్యాభివృద్ధి



ఎమ్మెల్యేతో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు

**షాద్‌నగర్,ప్రభాతవార్త,జూలై24:**గత పాలకులు విద్యను విధ్వంసం చేశారు.. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశారు. మా ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేకదృష్టి పెట్టింది. విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సంకల్పించిన నేపథ్యంలో పూర్వ విద్యార్థులు ఆయనను కలుసుకున్నారు. పురపాలిక పరిధిలోని 12వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు, పూర్వ విద్యార్థులు కలిసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందజేస్తామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, 12వ వార్డుకు చెందిన ఆకుల ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖదీర్, గంగమోని సత్తయ్య, మేడిగ వీరేష్, నందిగామ నరసింహ్మా, వెంకటేష్ గౌడ్, బాలకృష్ణ, ప్రభాకర్, కురువగడ్డ భాను, కడమోని గణేష్, రఘు, మంగలి శ్రీకాంత్, కుమ్మరి రవితేజ, వీరాంజనేయులు, కొక్కు సునీల్, రామాంజనేయులు, శివ, రంజిత్ యాదగిరి పాల్గొన్నారు.

# షాడో ఎమ్మెల్యేకు 20 శాతం కమీషన్..
## మాజీ ఎమ్మెల్యే పట్నం సంచలన ఆరోపణ



:మదన్‌పల్లి వద్ద వరద ప్రవాహానికి ధ్వంస మైన లోతట్టు వంతెనను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

**బొంరాస్‌పేట్, జులై 24, ప్రభాతవార్త:** సీఎం సొంత నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అన్ని అభివృద్ధి ప నుల్లో టెండర్లు పూర్తి కాక మునపే ముందస్తుగా షాడో ఎమ్మెల్యే కు 20 శాతం కమీషన్ అందుతున్నట్టు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి ని ఉద్దేశించి సంచలన ఆరోపణలు చేశారు. అందువల్లే సదరు కాంట్రాక్టర్‌లు వారితో కుమ్మకైన అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించక ఇష్టారాజ్యంగా అభివృద్ధి ప నులు చేపడుతున్నారని ఆయన మండిపడ్డారు. బుధవారం మండల పరిధిలోని మదన్‌పల్లి తండా దగ్గర నాణ్యత లోపించి వరద నీటి ఉదృతికి ధ్వంస మైన లోతట్టు వంతెన ను స్థానిక బారాస నేతలతో కలసి మాజీ ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం సొంత నియోజక వర్గ పరిధిలో చేపడుతున్న అన్ని అభివృద్ధి ప నుల్లో టెండర్లు పూర్తి కాక ముందే షాడో ఎమ్మెల్యే కు 20శాతం కమీషన్ ముడుపులు ముట్టిన పిదపే టెండర్ ప నులు మంజూరు అవుతున్నట్టు అధికార పార్టీ నాయకులే చెపుతున్నారని మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, సీఎం సోదరుడు తిరుపతి రెడ్డిని ఉద్దేశించి సంచలన ఆరోపణలు చేశాడు.దీంతో టెండర్లు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్‌లు , సంభందిత అధికారులతో కుమ్మక్కై అభివృద్ధి ప నుల ఎ ఇతరులకు అప్పగించి నాణ్యత ప్రమాణాలు పాటించక ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నరని అన్నారు. అందుకు మదన్ పల్లి వంతెనె నిదర్శనమని ఆయన తెలిపారు. ఇక నైనా నియోజకవర్గ వ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి ప నులు నాణ్యతతో చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ లేనిచో విజిలెన్స్ ఎంక్వైరీ పెట్టించి కాంట్రాక్టర్ లతో నిధుల రికవరీ చేపడతామని అధికారుల పై సైతం చర్యలు తప్పవని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు.అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బారాస రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బారాస శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మ దిన వేడుకల ఎ జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బారాస ముఖ్య నేతలు కోట్ల యాదగిరి, మహేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి,రవి గౌడ్, బంద శీ ను, లచ్చప్ప,సురేందర్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, కొస్గి జగన్ ఉన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా కల్వకోలు తిరుపతి

**కేశంపేట జూలై 24 ప్రభాతవార్త** : కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు కల్వకోల్ తిరుపతిని భారతీయ జనతా పార్టీ కేశంపేట మండలం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం నాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించినందుకు పార్టీబలోపేతం కోసంశక్తి వంచన లేకుండాకృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ కు నాకు ఈ అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కేశంపేట మండల అధ్యక్షురాలు రాధిక కు ధన్యవాదములు తెలిపిన కల్వకోలు తిరుపతి.

## పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితులకి తిరిగి అప్పగింత




**కేశంపేట జూలై 24 ప్రభాతవార్త :** జడ్చర్ల మండల పరిధిలోని ఎక్కయిపల్లి గ్రామానికి చెందిన శివ గత మూడు నెలల క్రితం కేశంపేట మండల కేంద్రానికి తన సొంత పనుల నిమిత్తం వచ్చాడు. పనులు ముగించుకొని ఇంటికి వెళ్దాం అనుకునే లోపు తన జేబులో నుంచి ఫోన్ ఎక్కడో పడిపోయిందని గమనించి కేశంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు, ఫిర్యాదు అందుకున్న సిఐ నరహరి తమ సిబ్బందితో సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి ఫోన్ ను గుర్తించి గురువారం కేశంపేట పోలీస్ స్టేషన్లో బాధితుడు శివకు ఫోన్ అప్పచెప్పారు. సిఐ నరహరి తో పాటు ఎస్ఐ రాజకుమార్, కానిస్టేబుల్ అశోక్ రెడ్డిలు పాల్గొన్నారు.

## రూ.4.40లక్షల ఎల్ఓసి అందజేత

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై 24 :** ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి అండగా ఉండి తనవంతు సహకారాన్ని అందిస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెచ్‌ఎంటీవీ జర్నలిస్టు శ్రీనివాస్ తల్లి ఆకుల నిర్మలమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.4.40 లక్షల ఎల్‌వోసీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం సమాజం కోసం పనిచేస్తుంటారని, అలాంటి వారికి అండగా నిలవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టు శ్రీనివాస్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెంది తిరుపతి రెడ్డి, మాజీ ఎంపటీసీ కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, లింగారెడ్డిగూడ అశోక్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చౌడపూర్ జూలై24 ప్రభాతవార్త** : మండల పరిధిలోని కొత్తపల్లి ఎస్టీ ఆశ్రమ పాఠశాల, మరికల్ ఎస్సీ హాస్టల్ లోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.నవాబుపేట వైద్యాధికారి శ్రవణ్ కుమార్ ఆదేశాలతో డాక్టర్ శ్రీజ విద్యార్థులను పరీక్షించి అవసరమైన మందులు అందించారు.శ్రీజ మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని సీజన్ లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమంతంగా ఉండాలని, తినేముందు చేతులు పరుచుకోవాలని తెలియజేశారు.శరభలింగం మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ చూపుతారని, చక్కగా చదువుకొని మీరు చదువుకున్న పాఠశాలకే ముఖ్య అతిథిగా రావాలని ఆకాంక్షించారు..అదేవిధంగా విద్యార్థులకు అందించే భోజనాన్ని బాలమ్మ పిహెచ్‌ఎన్, సూపర్వైజర్ విజయ, పంచాయతీ కార్యదర్శి సురేందర్ పరిశీలించారు..ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ బసప్ప ,నరేందర్ రెడ్డి తోపాటు వైద్య సిబ్బంది బాలమ్మ ,విజయ ,శరభలింగం, శ్రీనివాసులు పుష్ప ,ఇందిర మరియు, రాఘవేందర్, నరేందర్ యువజన సంఘ సభ్యులు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## స్కూల్‌లో సోలార్ సిసి కెమేరాలు ఏర్పాటు

**కేశంపేటజూలై24ప్రభాతవార్త:**మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలోని హైస్కూల్ లో కేశంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి సహకారంతో సోలార్ సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, తాజా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కానిస్టేబుల్‌అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీపుల్స్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం




**యాచారం జులై 24 ప్రభాతవార్త :**
యాచారంమండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కేర్ హాస్పిటల్ చదర్ఘట్ వారి సహకారం తో పీపుల్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యం లో గురువారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపు లో సుమారుగా 500 మంది పైగా రోగులకు కు ఉచితం గా వైద్య పరీక్షలు చేసి వాళ్లకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాచారం సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కు పీపుల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్, పోలేపల్లి వినోద్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పీపుల్స్ హాస్పిటల్ డాక్టర్ ఉగేందర్, డాక్టర్ తేజస్వి గౌడ్, డాక్టర్ నాగార్జున, కేర్ హాస్పిటల్ ప్రభాకర్ వివిధ గ్రామాల ప్రజలుపాల్గొన్నారు.

## నందివనపర్తిలో ఆయుర్వేద శిబిరం

**యాచారం జులై 24 ప్రభాతవార్త :**
ప్రాచీన ఆయుర్వేదంతోనే సర్వరోగ నివారిణి జరుగునని ఆయుర్వేద డాక్టర్ ఇందిర అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ప్రభుత్వం ఆయుర్వేద వైద్యరాలు డాక్టర్ ఇందిర ఆధ్వర్యంలో ప్రతి నెల రెండవ నాల్గవ గురువారం లలో గ్రామం నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించబడుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామం నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ప్రజలందరికీ ఉచితంగా షుగర్ పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించి అందరికీ మందులు పంపిణీ చేశారు. శిబిరంలో భాగంగా డాక్టర్ ఇందిరా మాట్లాడుతూ.. వర్షాకాలంలో రోగాల బారిన పడకుండా ఉండాలి అంటే తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలందరికీ వివరించినట్లు తెలిపారు. శిబిరంలో మోకాళ్ల నొప్పులకి, చర్మవ్యాధులకి, జీర్ణ కోసవ్యాధులకు,శ్వాస సంబంధ వ్యాధులకు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్,అటెండర్ దారా రాములు, ఆశ వర్కర్లు సైదమ్మ యాదమ్మ సువర్ణ, రామ్ రెడ్డి, విజయకుమార్, సుజాత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపాలిటీలో ఇంటింటికి మొక్కల పంపిణీ

**మేడ్చల్, జూలై 24. ప్రభాతవార్త :** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డులో ఇంటి ఇంటికి మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ చేశారు. మున్సిపల్ పరిధిలోని 23 వార్డులలో మొక్కల పంపిణీ చేస్తామని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచాలని కోరారు. తెలంగాణ రైసింగ్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ మేళా(స్టాల్స్) లో మహిళా సంఘా సభ్యులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులు ప్రదర్శించి వారిని ప్రోత్సహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మెప్మా ఇంచార్జి గిలీది నరేష్ గారు, మెప్మా ఆర్పీ లు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.